
అడల్ట్స్ ఓన్లీ!

A

# స్వీట్ రివెంజ్

-టి. వెంకటేష్



ఇంట్లోకి వస్తూనే ఓ పరిమళం-పలకరించింది. పులకిస్తూ చుట్టూ చూశాను ఎవరూ కనిపించలేదు.

ఇంతకు ముందు ఆ పరిమళం నన్ను ఉన్మత్తుడ్ని చేసిన గుర్తు.

'ఎక్కడబ్బా..!'

అలాగే ఆలోచిస్తూ ఉంటే 'గ్రూప్ టు' గోవింద. అంతరాత్మ ప్రబోధంతో ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టాను.

బాత్రూంకెళ్ళొచ్చేసరికి ఇందాక టేబుల్‌పై పెట్టిన పుస్తకం కనిపించలేదు. టేబుల్ అంతా వెదికాను. లేదు.

'ఏమైందబ్బా పుస్తకం..?! ఇక్కడే పెట్టానే. టేబుల్‌గాని మాయచేయలేదు కదా! నాన్‌సెన్స్, జడపదార్థం మాయ చేయడమేమిటి? ఒకవేళ అమ్మ తీసిందేమో? ఐనా అమ్మకేం పని..?' ఇలా తర్కించుకుంటూ కిటికీ వైపు చూశాను. అక్కడ కనిపించింది.

'అరే! టేబుల్‌పై ఉంచిన పుస్తకం కిటికీ దగ్గరకు ఎలా వెళ్ళింది..? పుస్తకానికి కాళ్ళు రాలేదు కదా! ఏమో..! నేను మాత్రం ఖచ్చితంగా టేబుల్‌పైనే పెట్టాను.'

''అమ్మా-కాఫీ'' కేకవేసి జి.కె.బుక్ తెరిచాను.

కరెంట్ ఎఫైర్స్ చదువుతోంటే కాలమే తెలియలేదు. ఎందుకో హఠాత్తుగా ఆగాను. టేబుల్‌పై కాఫీ కప్పు. కానీ అందులో కాఫీ లేదు. 'నేనెప్పుడు తాగానబ్బా..!' ఆలోచనలో పడ్డాను.

ఎంతసేపటికీ గుర్తుకు రావటం లేదు. 'మరైతే కప్పే కాఫీని తాగిందా? అలా జరగడానికి వీల్లేదే!' చుట్టూ పరికించి చూశాను. ఎవరూ లేరు. నామీద నాకే అనుమానమేసింది. తల విదిల్చాను.

రెండు పేజీలను తిరగేశానో లేదో పక్కున నవ్వు వినిపించింది.

గిరుక్కున వెనక్కు తిరిగాను.

ఎవరూ లేరు.

అంతా భ్రమనుకొని భుజాలెగరేశాను. కాసేపటికి అదే నవ్వు. పొగరుబోతు... కోయిల కూసినట్టు.

రివ్వున వెనక్కు చూశాను.

ఖాళీ.

'కొంపతీసి తలుపులుకాని నవ్వడం లేదు కదా! ఐనా తలుపులు కూడా ఇంత అందంగా నవ్వుతాయా? తలుపులు నవ్వడమేమిటి? చోద్యం కాకపోతే.' నా వూహలు నాకు నవ్వు తెప్పించాయి.

కొన్ని క్షణాలు గడిచాయి. చౌరాసియా ఫ్లూట్‌లా మరలా నవ్వు..

చూడకూడదనుకుంటూనే మంత్రముగ్ధుడ్నయి తల తిప్పబోయాను.

రెండు పద్మాల్లాంటి అరచేతులు నా కళ్ళను సున్నితంగా దాచేశాయి.

ఇందాకటి పరిమళం నా చుట్టూ..

అప్పుడు గుర్తొచ్చింది. హిమదీప..

'అంటే నన్నిందాకట్నుంచి ఆటపట్టించింది 'జడ' పదార్థమేనన్న మాట!

ఐతే ఈ సౌందర్య రాక్షసిని ఊరికే వదలకూడదు.'

''ఓహో జయా..నువ్వా! వదులు ఎవరైనా చూస్తే బాగోదు. ఇంట్లో అమ్మ కూడా ఉంది.'' స్వీట్‌గా ఉడికించాను.

''భలే కనిపెట్టేశావే బావా!'' అని ఆగి ''ఓ సారి వెళ్ళి ఫేసును అద్దంలో చూసుకో. జయట జయ. నేను తప్ప నిన్నెవ్వరూ ప్రేమించరు. ప్రేమ జబ్బునపడి దేవదాసు కాకుండా ఏదో బావవు కదాని జాలిపడి ప్రేమించుకోమన్నాను'' నడుం మీద స్టైల్‌గా చేతులుంచుకుని పోజిచ్చింది.

''అమ్మ నా మరదలా..! దెబ్బకు దెబ్బకొట్టి సరిజోడీవనిపించుకు

న్నావు..ఐ లైకిట్. ఇంతకీ ఈ మేనక రాకకు కారణం..?'' నాటక ఫక్కీలో గొంతు మార్చాను.

''విశ్వామిత్రుల తపోభంగం కలిగించడానికే'' తనూ అనుకరించింది.

''అంటే..'' కాస్త తొట్రుపాటుతో ముఖం చిట్లించాను.

''ఏముంది తమరేదో పరీక్షకు సిద్ధమవుతున్నారట. అది భగ్నం చేయటానికే మేము వచ్చాం.'' పెదాల వెనుక నవ్వుని బిగపట్టి అంది.

''అమ్మో! ఇది అన్యాయం. దారుణం.*కుట్ర'' అరిచాను.

''మాడు విశ్వామిత్రా. అలా గొంతు చించుకుంటే ప్రయోజనం లేదు. పోయినసారి నీవు మా ఊరికి వచ్చి నా దగ్గర చేసిన పోకిరి వేషాలు గుర్తుకు తెచ్చుకో'' అరచేతిని గాలిలో ఇలా తిప్పింది.

అలా ఆకు పచ్చని జ్ఞాపకాల్లోకి తొంగిచూశాను.

★★★

అత్తయ్య, మామయ్య కుశల ప్రశ్నలకు సమాధానాలిచ్చి హిమదీప గది లోకెళ్ళాను. నా ఆత్రం చూసి వాళ్ళు చిన్నగా నవ్వుకోవడం గమనించకపోలేదు నేను.

నా అలికిడి ఏమాత్రం పట్టించుకోనంత శ్రద్ధగా మంచంపై బోర్లా పడుకుని రెండు కాళ్ళను పైకెత్తి ఆడిస్తూ మోచేతులను వరుసనకు ఆన్చి, పుస్తకంలోకే ముఖాన్ని దూర్చి ఉంది.

వయసు భారానికి పైట అప్పుడు జారుకుందో, రెండు పూల వనాలు ఒరుసుకుని ఒక్కటై విరబూసినట్లు, పయోధరాలు నాకేసి నీలోత్పలాన్ని ఎక్కుపెట్టాయి. నాలోని ప్రయాణ బడలిక కాస్తా మోహ మేఘమై ముసురేసింది.

ఉన్నట్టుండి ఒక్కసారిగా ఒళ్ళు విరుచుకొని వెలకిలా ఒరిగి ముఖంపై పుస్తకాన్ని అలాగే ఉంచుకుంది. ఇక నిగ్రహించుకోలేక వద్దకు చేరాను.

తలవని తలంపుగా ప్రత్యక్షమైన నన్ను చూస్తూ– ''బావా..! ఎప్పుడొచ్చావు?'' పైటను సర్దుకుంటూ ఆశ్చర్యానందాలతో ప్రశ్నించింది.

దూది పింజలా తేలిపోయిన మోహంతో నీరసంగా ''ఇప్పుడే'' అని మంచంపై కూలాను.

''అదేంటి బావా అంత డల్‌గా ఉన్నావు? ఎక్కడైనా మనసు పారేసుకుని వచ్చావా? ఏమిటి?'' వేళాకోళమాడింది.

అమాయకంగా అవునని తలాడించాను.

''అయ్యోపాపం ఎక్కడా..?''

''ఇక్కడే ఈ కుంభరాశును చూశాకే..'' వివశత్వంతో గొణిగాను.

ఆ మాటలు వినిపించాయో లేక చూపులోని ఆశను గ్రహించిందో ''ఛీ..'' అని నా భుజాన్ని పుస్తకంతో చరిచి లేవబోయింది.

చప్పున చేతిని అందుకున్నాను.

''చదువుకుంటుంటే ఏమిటి అల్లరి..వదులుబావా..'' చిరుకోపంతో చేతిని వెనక్కు తీసుకోవాలని ప్రయత్నించింది.

# కిస్ అండ్ టెల్

ప్రపంచంలో అధిక శాతం కేవలం ఒక్క నిమిషం మాత్రమే ముద్దు పెట్టుకోగలరట.



ఇక కళ్ళు తెరిచి ముద్దు పెట్టుకునే వారి జనాభా 1/3 వంతు మంది. స్త్రీలు పెదవుల మీద కన్నా మెడ మీద, చెవుల మీద ముద్దు పెట్టుకోవడాన్ని ఇష్టపడతారు. కిస్ ఎప్పుడూ సెన్సిటివ్‌గా ఉండాలని వీరు కోరుకుంటే పురుషులు ఇందుకు భిన్నంగా నోట్లో నోరు పెట్టి కిస్ చేయడాన్ని ఇష్టపడతారు.

కనీసం ఒక గంట ముద్దు పెట్టుకుంటే 350 కాలరీలు ఖర్చు అవుతుందట.

–ఆదెళ్ల

నేను వదల్లేదు.

''ఏమిటి బావా? వారం కిందటే కదా వచ్చి ఎగ్జామ్ టైమ్ అన్నా... డా నా మూడ్‌నంతా పాడు చేసెళ్ళావు.. అంతలోనే మళ్ళీ వచ్చి ఇలా ... చేస్తోంటే ఎమ్.ఎ. ఎలా గట్టెక్కను?'' బుంగమూతి పెట్టింది.

''అయ్యో! నీ చదువు నా పెళ్ళికొచ్చింది. పెళ్ళయింతర్వాత చదువుకోవచ్చు కదా! అంటే, ఏకాగ్రత దెబ్బ తింటుందని కావాలని వాయిదా వేశావు. దిండూ, నేను ఎన్నాళ్ళిలా..?''

''అలా అలక చూపించకు బావా.. పెళ్ళి ముహూర్తం ఎంతో దూరం లేదులే'' మెత్తగా నవ్వుకుంది.

''అందాక ఆగలేనమ్మా. ఎన్నిసార్లడిగినా కాదంటావు. ప్లీజ్ ఒక్కసారి తప్పేమీలేదు'' అభ్యర్థిస్తూ మోకాళ్ళపై తల ఆన్చిన దీప ముఖం దగ్గరకు ముఖం చేర్చాను.

లోనికి రాబోయిన మామయ్య ఇది చూసి చిన్నగా దగ్గారు. ఇద్దరం ఉలిక్కిపడి దూరమయ్యాం.

''ఒరేయ్. స్నానం కానిస్తే భోజనానికి అందరమూ కూర్చుందాం.'' కంఠంకంచులా మోగింది.

నేను ఉడుక్కుంటూ వెళ్ళడం చూసి తను నోటికి చేతిని అడ్డు పెట్టుకుని నవ్వుకుంది.

అత్తయ్య ప్రేమతో కొసరి వడ్డించి భోజనం ముగించేసరికి నిద్ర ముంచుకొచ్చింది. పడుకున్నాను. గాఢంగా నిద్ర పట్టేసింది. ఉన్నట్టుండి ఉరుము ఉరిమిన శబ్దం. ఉలిక్కిపడి లేచాను. ఉక్కపోతగా ఉంటే కిటికీ రెక్క తీశాను. చల్లగాలి రివ్వున ముఖాన్ని ముద్దాడింది. బయట హోరున వర్షం.

ఎవరో గేటు తెరుచుకుని లోనికి రావడం చూసి లేచాను.

ఓ జలకన్య చినుకుల ముత్యాలను రాలుస్తూ గుమ్మంలోకి వచ్చింది.

''ఛీఛీ పాడు వాన. రుక్మిణమ్మగారింటికి వెళ్ళి అమ్మను పిల్చుక వద్దామని అలా వెళ్ళానో లేదో ఇలా మధ్యలోనే వెనక్కు పంపింది.'' అని సణుక్కుంటూ ఎదురుగా నేనున్నానన్న సంగతే మరచి పైట తీసి పిండుకోసాగింది.

ఉదయం సీను..మరలా..నాలో మరుడు మధుకీలను రగల్చాడు. నిజంగా తడిసిన వేళనే చూడాలి తరుణుల అందాల్ని.

ఓ చిలిపి చినుకు నుదుటి నుంచి నాసికపై జారి అధరాన్ని చుంబించి కంఠసీమగుండా యెదలోయలోకి జారుతూ నాకేసి జాలిగా చూసి కాసేపక్కడే ఒదిగి, మరలా విలాసంగా ఉదరంపై నాట్యమాడి నాభి ఊబిలోకి గర్వంగా జారడాన్ని అలాగే చూస్తోన్న నాకేసి అప్పుడు చూసింది దీప.

''బావా! ఎప్పటి నుంచి ఇలా చూస్తూ..ఛీ నీకు బొత్తిగా సిగ్గులేదు'' అని గభాల్న పైటను కప్పుకుంది సిగ్గు సిగ్గుగా.

''నాకెందుకమ్మా సిగ్గు..నీకుంటేనే అది అందం.'' అని హిమదీపను అలాగే తలుపుకి ఆన్చాను.

నా తమకపు స్పర్శకు లతల వణికింది. ''వదులు బావా..నాకెందుకో భయంగా ఉంది. ఇంట్లో ఎవర లేరు కూడానూ'' అంటూ తప్పుకోబో యింది.ఎటూ వెళ్ళకుండా రెం చేతుల్తో తన భుజాలపై గొక్కిపట్టాను. తన నుంచి వస్తోన్న వేడిశ్వాస లో కోర్కె సెగలకు ఆజ్యవ యింది.

''ప్లీజ్.. ఒక్కసారి..'' మత్త గా అర్థిస్తూ మెత్తగా నడువ మడతపై చేయి వేశాను.

హఠాత్తుగా..నా ఆశలపై చ న్నికోలా ఝళిపిస్తూ–

''పెళ్ళి కాకుండానే శృతిమి చిన శృంగారం తప్పు..'' ని నా పెదాలపై చూపుడు వేలునుంచింది.

విసురుగా ఒక్కసారి నన్ను దూరంగా నెట్టి, పరుగున దిలోకెళ్ళి తలుపు వేసుకుంది.

మధుపాత్ర అందినట్టే అంద అందకుండా పోయిన ఉక్ర షంతో ఉడుక్కుంటూ అన్నాను. ''ఇదిగో పూ..ముచ్చటపడి ముద్దడి తే మొండికేసి నిరాశపరుస్తావు కదూ!''

''అలా నిరుత్సాహపడవద్దు బావా. ముద్దే సెక్స్‌కు తొలి బెట్టు. ఆ మైకపు ముద్దు నిన్నూ, నన్నూ ఎంతదా తీసుకెడుతుందో ఎవరికి తెలుసు? బయటకి వెళ్ళిన అమ్మా, నాన్న మన చూడకూడని పరిస్థితుల్లో చూస్తే ఎంత అసహ్యంగా ఉంటుంది. చెప్పు.. ళ్ళి తర్వాతే అన్నీనూ..ర్థం చేసుకో ప్లీజ్..!'' తను అనడం నేను ఉ రుమనడం గుర్తొచ్చాయి.

★★★

''అంటే రివెంజ్ తీసుకోవా వచ్చావా?'' బింకంగా ప కాను.

''యా!'' తలాడిస్తూ దర్ప గా పోజిచ్చింది.

''నా బుజ్జి మరదలివి కదూ ఇప్పుడు నాకు లక్ష్యం ము ్యం. గ్రూప్ టూ ఖచ్చితంగా కొట్టాలి. నా వ గాడ్ పాడు చేయకు..ప్లీజ్..'' దీనంగా ముఖముంచాను.

''సరే బావా..ఇంతగా బతి లాలుతున్నావు కాబట్టి వదిలేస్తాలే. ఇంతకీ ఏం చదువుతున్నావు?''

''జనరల్ స్టడీస్''

''ఐతే నీ మెదడుకు మేత త నిసరి. నీ నాలెడ్జెంతుందో కొలుస్తా. నేనడిగే ప్రశ్నలకు సమాధానాలిస్తావ ?'' పంతులమ్మలా అభిన యించింది.

విద్యార్థిలా చేతులు కట్టుకున ను.

''ఆఫ్రోడైట్ ఎవరు?''

కాసేపు బుర్ర బద్దలు కొట్టు న్నాను. తట్టలేదు. తెలియ దని తలాడించాను.

''అయ్యోరామ! ఇంత చిన్న ట్ తెలియదా? అందమైన పిరుదులుగల గ్రీకుల శృంగార దేవత. తెలిసిం !'' చిలిపిగా చూసింది.

''ఇదిగో మళ్ళీ నన్ను ఆటప స్తున్నావు. ఇవి పుస్తకంలో వు. నీవు కావాలని కల్పిస్తున్నావు.''

''అబ్బా! నీకేమీ తెలీదు బావా. పుస్తకంలోవే చదివితే ఎలా పాసవుతావు. నా మస్తిష్కంలోవి కూడా నీ బుర్రలోకి ఎక్కించుకుంటే గ్రూప్ టు ఏం ఖర్మ గ్రూప్ వన్నే పాసవుతావు. నెక్స్ట్ క్వశ్చన్. కామ సూత్రాలు రాసిందెవరు?''

నాకు రూఢిగా అర్థమైంది. నన్ను ఏడిపించడానికే ఈ ప్రశ్నలని. ఐనా తెలిసిన సమాధానం చెబితే పోలా! ఠక్కున 'వాత్స్యాయనుడు' అని గట్టిగా చెప్పబోయి సిగ్గుతో గొణిగాను.

''అలా అమ్మాయిలా సిగ్గుపడతావేం? ఐనా పప్పులో కాలేశావు. రాసింది మల్లినాగుడు.'' నాలుకను దవడలోకి చొప్పి ఎటో చూస్తూ స్టైలిచ్చింది.

''కాదు. వాత్స్యాయనుడు'' గట్టిగా అరిచాను.

''నెమ్మది. ఇంట్లో అత్తమ్మ ఉంది'' అనగానే బిడియంతో ఒదిగాను.

''ఇంకో ఛాన్స్. బాగా గుర్తుకు తెచ్చుకో..'' కళ్ళెగరేస్తూ కవ్వించింది.

''అంత ఆలోచించాల్సిన పనే లేదు. అందరికీ తెలుసు ఆ పేరు. రాసింది అతనే'' చెప్పాను.

నాకేసి జాలిగా చూసి ''వాత్స్యాయనుడి అసలు పేరే మల్లినాగుడు'' తాపీగా అంది.

నేను అబ్బురంగా దీపూకేసి చూశాను. చిన్నగా నన్ను తన ట్రాన్స్‌లోకి తీసుకెళ్ళసాగింది.

''ప్రాంచద్భూషణ బాహుమూల రుచితో పాలిండ్లు
పొంగారపై యంచులో మోవగ కౌగిలించి
అధరం భాసింపగా..
వరూధిని ప్రవరునితో అన్న ఈ పద్య భావం నీకు తెలుసా?'' వత్తి పలికింది.

''హవ్వ హవ్వ..ఆడపిల్ల మాట్లాడవలసిన మాటలేనా ఇవి. ఎంత తెలుగు సాహిత్యంతో పరిచయమున్నా మరీ ఇంత పచ్చిగానా..? పనిగట్టుకుని వచ్చి నన్ను శృంగార హింస చేయడం నీకు ధర్మమా! ఎగ్జామ్ కూడా ఎంతో దూరం లేదు. చదవాల్సింది బోలెడంత ఉంది. ఇంతటితో నన్ను వదిలేయ్ తల్లీ. ఇంకెప్పుడూ చదువుకునే టైమ్‌లో అల్లరి పెట్టను..బుద్ధొచ్చింది'' అని చెంపలేసుకున్నాను.

కిల కిల నవ్వి ''అలా రా దారికి. తమ దాకా వస్తేగానీ తెలియలేదు అబ్బాయిగారికి'' అని వెళ్ళబోతూ ఆగింది.

''ఇంకేం..?'' వెనక్కి ఒదిగి బిక్కముఖమేశాను.

''అంత ఫీలింగ్ వద్దులే. నువు అడిగింది, నేను కాదంది, ఇప్పుడిస్తున్నది ఇదే..! సిద్ధంగా ఉండు..'' అని తన అధర సుధను లిప్తపాటుకాలంలో నా పెదాలపై ఒంపి వెళ్ళిపోయింది. వీడిన పరిమళం వైపే చూస్తూ అనిమేషుడ్నయ్యాను.

★

